పిల్లల బొమ్మల

# లాలా లజపతిరాయ్



మాదిరాజు గోవర్ధన రావు

# పిల్లల బొమ్మల

# లాలా లజపతిరాయ్




రచన

**మాదిరాజు గోవర్ధనరావు**

సంపాదకులు

డాక్టర్ **వెలగా వెంకటప్పయ్య** పిహెచ్.డి.



ప్రచురణ

**స్వాతి బుక్ హౌస్**

**28-22-20 రెహమాన్ వీధి, అరండల్‌పేట, విజయవాడ 520 002**

**పిల్లల బొమ్మల**
**లాలా లజపతిరాయ్**

రచన :
**మాదిరాజు గోవర్ధనరావు**

సంపాదకులు :
**డాక్టర్ వెలగా వెంకటప్పయ్య**

© **స్వాతి బుక్ హౌస్**

విజయవాడ – 520 002
సెల్ 9848082432

లోపలి బొమ్మలు :
**రావు**

టైప్ సెట్టింగ్
**లిల్లీ, తెనాలి**

వెల 60-00

ముద్రణ :
**నాగేంద్ర ఎంటర్ ప్రైజస్,**
**విజయవాడ** – 520 002

# విషయ సూచి

| | | |
|---|---|---|
| 1 | పరిచయం | 3 |
| 2 | కుటుంబం, బాల్యం | 4 |
| 3 | విద్య | 6 |
| 4 | న్యాయవాది | 7 |
| 5 | అర్యసమాజం | 8 |
| 6 | అంగ్లో–వైదిక్ కళాశాల | 9 |
| 7 | అమెరికా పర్యటన | 11 |
| 8 | దీన జనోద్ధరణ | 12 |
| 9 | కాంగ్రెస్ రాజకీయాలు | 14 |
| 10 | ఇంగ్లాండు పర్యటన | 18 |
| 11 | దేశాంతరవాస దీక్ష | 20 |
| 12 | కాంగ్రెస్‌పై వైరాగ్యం | 24 |
| 13 | విదేశాలలో ప్రచారం | 26 |
| 14 | సైమన్ కమీషన్ | 28 |
| 15 | పత్రికా రంగం | 33 |
| 16 | అల్లుని మృతి | 35 |
| 17 | అలుపెరుగని యోధుని విశ్రాంతి | 38 |

# పరిచయం

'ఉప్పు కప్పురంబు ఒక్కపోలికయుండు, చూడచూడ రుచుల జాడవేరు. పురుషులందు పుణ్య పురుషులు వేరయా' అని ఒక శతకకారుడు శెలవిచ్చారు. పుణ్యపురుషులను మరి గుర్తుపట్టేది ఎలా ? తన తరంలోని వారి ఆలోచనలపై తనదైన ప్రభావాన్ని కలిగించినవారు గొప్పవారని బీకన్స్‌ఫీల్డ్ అనే ఒక మేధావి నిర్వచించారు. వివిధ వర్గాలకు నాయకత్వం వహించిన వ్యక్తుల త్యాగాలు మనకు చరిత్రలో కనిపిస్తుంటాయి. ఆ తరువాత చూస్తే ఆ త్యాగాలు నిరుపయోగంగా తేలిపోతాయి. కానీ కొందరి త్యాగాలే ఆ దేశ చరిత్రలో నిలిచిపోవటం సత్యం. అలా నిలిచిపోయిన చారిత్రక వ్యక్తుల కోవలోకి లాలా లజపతి రాయ్ వస్తారు. లాలాజీ జీవితం భారత స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రలో ఒక మైలు రాయి. ఆనాటి ప్రజలను ఎందరినో వారి భావాలు, త్యాగాలు ప్రభావితం చేశాయి. వారి పిలుపు దేశ ప్రజల గుండెలలో మారుమోగి, లక్షలాది మంది భారతీయులు స్వాతంత్ర్య ఉద్యమంలోకి దిగి, ఆ మహాయజ్ఞంలో సమిధలు అయ్యారు. కోట్లాది ప్రజలకు ఆరాధ్య దేవతగా లాలాజీ వీరపూజలు అందుకున్నారు. 'నేను మరణించవచ్చు, కాని నానుండి వెలువడే ప్రతి నెత్తురు చుక్క నుండి లక్షలాది స్వాతంత్ర్య సమరయోధులు ఉద్భవిస్తారు' అని ప్రకటించిన లాలాజీ మాట నిజం అయింది. తన మరణానంతరం స్వాతంత్ర్యోద్యమం మరింతగా విస్తృతం అవుతుందని తెలిసిన భవిష్యత్ దర్శకుని జీవితం మనకు స్ఫూర్తిదాయకం. లాలాజీ చరిత్ర ఏనాటిదో కావచ్చు. ఆనాటి సాంఘిక, రాజకీయ, ఆర్థిక పరిస్థితులకు, ఈనాటికి పొత్తు లేకపోవచ్చు. వ్యక్తులకు గొప్పతనం కేవలం ఆపాదించటం వలన వస్తుందా, ఆపాదించుకుంటే చరిత్రలో అది నిలుస్తుందా, సామాన్యులు మాన్యులవటం ఏ ఏ విషయాలపై ఆధారపడి ఉంటుంది, సామాన్య కుటుంబాల నుండి అసామాన్యులు ఉద్భవించటం జరిగేపనేనా అనే విషయాలకు సమాధానం వీరి చరిత్ర నుండి వస్తుంది. అందుకై మనకు లాలాజీ చరిత్ర పఠనీయం.

# చారిత్రక నేపథ్యం

భారతదేశం ఒక పాడి ఆవు వంటిది. ఆ పాడి ఆవు పొదుగు నుండి పాలను పిండుకునేందుకు 'ఈస్ట్ ఇండియా కంపెనీ' పేరుతో ఆంగ్ల వర్తకులు భారత దేశానికి వచ్చారు. ఇతర దేశాల వ్యాపారులను ఆదరించినట్లే భారతీయులు వారినీ ఆదరించారు. దురాశాపరులైన ఆ బ్రిటిష్ వ్యాపారులు రక్తం వస్తున్నా లెక్క చేయక ఆవు పొదుగును పిండుకోవడం భారతీయులను ఆవేశానికి గురిచేసింది. దాంతో 1857లో 'సిపాయిల తిరుగుబాటు' జరిగింది. దానినే చరిత్రకారులు 'మొదటి భారత స్వాతంత్ర్య సంగ్రామం'గా పిలిచారు. ఆ తిరుగుబాటు సుమారు రెండేళ్లపాటు కొనసాగి ఆంగ్లేయుల ఉనికికే సవాలుగా మారింది. దేశ పాలకులు కొందరు ఆంగ్లేయులకు తొత్తులుగా మారడంతో, ఉవ్వెత్తున లేచిన ఆ తిరుగుబాటును పాలకులు అణచివేయగలిగారు. తదనంతరం మనదేశం ఈస్ట్ ఇండియా కంపెనీ పాలన నుండి ఇంగ్లాండు మహారాణి ప్రత్యక్ష పాలనలోకి వచ్చింది. దేశ ప్రజలను సుభిక్షంగా పాలిస్తామని చెపుతూ, దేశ ప్రజలపై నిర్బంధాలను పెంచారు. దాంతో భారతీయుల పరిస్థితి 'పెనం మీద నుండి పొయ్యిలో పడినట్లు' అయింది. ఆ చారిత్రక నేపథ్యం లాలాజీ జన్మించేనాటికి ఉంది.

పంజాబ్ రాష్ట్రం, అంబాలా జిల్లాలోని రూపర్ గ్రామంలో రాధాకిషన్ ఒక ప్రభుత్వ పాఠశాలలో ఉర్దూ ఉపాధ్యాయుడు. వారి బాల్యంలో విద్యాభ్యాసం అంతా 'మదర్సా'లని పిలువబడే ఇస్లాం మత పాఠశాలలో జరిగింది. జన్మతః హిందూ మతానికి చెందిన రాధాకిషన్ ఇస్లాం మత సంప్రదాయాలను ఆచరించేవారు. వారి భార్య గులాబ్ దేవి. ఆమె కూడా జన్మతః హిందూ



కుటుంబానికి చెందినవారైనా 'సిక్కు మత' సంప్రదాయాలను అనుసరించేవారు. అలా భిన్న మత నమ్మకాలు గల ఆ భార్యా భర్తల మధ్య ఆ విషయాలపై చిన్నా చితకా ఘర్షణలు చోటు చేసుకుంటుండేవి. గులాబ్‌దేవి పంజాబ్‌లోని ఫిరోజిపూర్ జిల్లా పరిధిలో గల దోడిగ్రాంలోని తన పుట్టింటిలో 1865 జనవరి 28న లజపతి రాయ్‌కి జన్మనిచ్చింది.

పుట్టుకతోనే కొన్ని అనారోగ్య లక్షణాలతో జన్మించిన ఆ బాలునికి మలేరియా వ్యాధి సోకటం వల్ల మరింత అనారోగ్యం పాలయ్యాడు. ఆ అనారోగ్య లక్షణాలు లాలాజీని జీవితకాలం వేధించాయి. ఆ అనారోగ్యం వారి అభివృద్ధిని ఏమాత్రం ఆటంకం కలిగించలేక పోయింది. కార్య సాధకులకు గమ్యం చేరేందుకు ఉండే పట్టుదలను ఏ ఇతర పరిస్థితులు సడలించలేవు.



లాలాజీ ప్రాథమిక విద్యాభ్యాసం తండ్రి ఒడిలో జరిగింది. వృత్తి రీత్యా ఉపాధ్యాయులైన తండ్రి వద్ద ప్రాథమిక విద్య పూర్తి చేశారు. ఆ తరువాత ప్రాథమికోన్నత విద్యను తండ్రి పనిచేసే ప్రభుత్వ పాఠశాలలో పూర్తిచేయడం జరిగింది. 13 ఏళ్ల వయసులో 1878 నాటికి లాలాజీ 6వ తరగతి పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు. ఆ తరువాత హైస్కూలు విద్యను సిమ్లాలో 1880 నాటికి పూర్తిచేశారు. ఆనాటికి లాలాజీకి 15 ఏళ్ల వయసు ఉండేది.

ఆ తరువాత విద్యను కొనసాగించేందుకు కుటుంబ ఆర్థిక పరిస్థితులు సజావుగా లేవు. ఏదో ఒక ఉద్యోగంలో చేరి కుటుంబ పోషణ చేయమని తండ్రి కోరారు. కానీ జీవితంలో ఉన్నత శిఖరాలు చేరేందుకు ఉన్నత విద్యను అభ్యసించాలని లాలాజీ ఆశించేవారు. తండ్రిపై భారం పడకుండా ఉండే షరతుపై లాలాజీ

తన చదువును కొనసాగించారు. విశ్వవిద్యాలయంవారి ఉపకార వేతనాన్ని పొందిన లాలాజీ లాహోరులోని ప్రభుత్వ కళాశాలలో రెండేళ్ల పాటు విద్యను కొనసాగించారు. ఎన్ని పూటలు తిన్నారో, ఎన్ని రోజులు పస్తులు ఉన్నారో ఎవరికీ తెలియకుండా గుట్టుగా కళాశాలలో విద్యాభ్యాసం చేశారు. ఆరోగ్యం దెబ్బతింటున్నా లెక్కచేయలేదు. 'పుస్తకాల పురుగు' అని తోటి విద్యార్థులు వెక్కిరించేవారు. వినోదం అంటే తెలియదు, విశ్రాంతి ఎరుగరు.

# న్యాయవాది

ఆ కాలంలో కష్టించి పనిచేసే మనస్తత్వం ఉన్న యువకులకు న్యాయరంగంలో మంచి ఉపాధి అవకాశాలు ఉండేవి. న్యాయవాద వృత్తిలో ప్రవేశించేందుకు ఆనాడు డిగ్రీలు అవసరం లేదు. కొన్ని ప్రవేశ పరీక్షలలో ఉత్తీర్ణులై న్యాయవాదిగా ఉపాధి పొందవచ్చు. చిన్నస్థాయి ప్రవేశ పరీక్షల ద్వారా న్యాయరంగంలో ప్రవేశించేవారిని 'ముక్తార్'లు అని పిలిచేవారు. వారు చిన్న చిన్న కేసులు చేపట్టి ఫీజులను పొందే వీలుండేది. తన కుటుంబ ఆర్థిక పరిస్థితి మెరుగు పడకుండా తాను ముందడుగు వేయడం న్యాయం కాదని భావించిన లాలాజీ ముందుగా న్యాయవాద వృత్తి మొదటి పరీక్షను పూర్తి చేశారు. 1885లో న్యాయశాస్త్ర పట్టా పొందారు.

న్యాయవాద వృత్తిలో ప్రవేశించేందుకు ప్రాథమిక అర్హత సంపాదించిన లాలాజీ తన 18వ ఏట జగ్రావ్ రెవిన్యూ న్యాయస్థానంలో ప్రవేశించారు. తదనంతరం 1886లో హిస్సార్ పట్టణానికి మారడంతో వారి వృత్తి విస్తృతమైంది, ఆర్థికంగా నిలదొక్కుకున్నారు. ఆరేళ్లపాటు హిస్సార్ పట్నంలో న్యాయవాదిగా పేరు ప్రతిష్ఠలు పొంది, పట్టణ పురపాలక సంఘ గౌరవ కార్యదర్శిగా మూడేళ్లు సేవ చేశారు. న్యాయవాద వృత్తి కంటే వారి మనసు ఎప్పుడూ సాంఘిక సేవా కార్యక్రమాల వైపే మొగ్గు చూపుతుండేది. ఆనాటికి పంజాబ్ ముఖ్య పట్టణమైన లాహోర్‌లో

హైకోర్టు సమాన హోదా గల ఛీఫ్ కోర్టు ఉండేది. 1892 నుండి లాహోరుకు తన న్యాయవాద వృత్తిని మార్చుకున్న లాలాజీ 1898 నాటికి వృత్తి ఒత్తిడులను తగ్గించుకుని ప్రజాసేవకు జీవితం అంకితం చేశారు.

# ఆర్య సమాజం

విద్యార్థి జీవితం లాలాజీ ఆలోచనా ధోరణిని విస్తృత పరిచింది. ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాల ఉద్యమ నాయకుల జీవితాలను క్షుణ్ణంగా పరిశీలించే అవకాశం పుస్తక పఠనం ద్వారా వీరికి కలిగింది. ఆయా దేశప్రజల జీవితాలపై ఎంతో ప్రభావం కలిగించిన ఎందరో నాయకులు వీరి మనసులో నిలిచిపోయారు. దాంతో తన మాతృభూమిని తీర్చిదిద్దడం తప్ప మరేపని తనకు సంతృప్తిని ఇవ్వదని భావించారు.

లాహోరు నగరంలో కళాశాల విద్యార్థిగా ఉన్న లాలాజీని 'ఆర్య సమాజం' ఎంతో ఆకర్షించింది. స్వామి దయానంద సరస్వతి అనే సంస్కర్త ఆర్య సమాజాన్ని స్థాపించారు. ఆనాటికి హిందూ మతం ఎన్నో మూఢాచారాలకు నిలయంగా ఉండి యువకులు పరాయి సంస్కృతి పట్ల మొగ్గు చూపేలా ఉండేవి. స్వామి దయానంద హిందూ సమాజాన్ని సంస్కరింపదలచి వేద విజ్ఞానాన్ని, భారత సంస్కృతిని ప్రచారం చేయడం ప్రారంభించారు. హిందూ సమాజంలోని సాంఘిక దురాచారాలను, మూఢ నమ్మకాలను ఖండిస్తూ దేశ ప్రజలను జాగృతులను చేసే ఆశయంతో ఆర్యసమాజం పని చేయడం లాలాజీని ఎంతో ఆకర్షించింది. 1882 నాటికి ఆర్య సమాజంతో పరిచయం కలిగింది. స్వామి దయానంద సరస్వతిని తన ఆధ్యాత్మిక గురువుగా భావించారు. 1887లో ఆర్య సమాజ సభ్యునిగా చేరారు. ఆ సమాజ కార్యక్రమాల ప్రచారంలో క్రియాశీలక పాత్ర వహించారు. ఊరూర తిరిగి హిందూ మతంలోని దురాచారాలను ఖండిస్తూ బోధనలు చేశారు. ఎన్నో ప్రాంతాలలో ఆ సమాజ

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Lala+Lajpat+Rai**

* * *